Eenadu 01-08/05/18.



సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని అమీర్‌పేట మెట్రోరైలు స్టేషన్‌లో మహిళల ప్రత్యేక బోగీని ప్రారంభిస్తున్న మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

# వలయంలా మెట్రో

- హైదరాబాద్ నగరం చుట్టూ విస్తరణ యోచన
- అమీర్‌పేట-ఎల్‌బీనగర్ మార్గం జులై నాటికి పూర్తి
- మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి వెల్లడి
- మెట్రోలో మహిళల కోసం ప్రత్యేక బోగీ ప్రారంభం

ఈనాడు, హైదరాబాద్: నగరం చుట్టూ వలయంలా మెట్రోను విస్తరించాలన్న ప్రణాళికలు ఉన్నాయని హైదరాబాద్ మెట్రో రైలు(హెచ్‌ఎంఆర్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రో రైల్లో మహిళల కోసం ప్రత్యేకంగా కేటాయించిన బోగీ(కోచ్)ని ఎల్‌అండ్‌టీ హైదరాబాద్ మెట్రో ఎండీ కేవీబీరెడ్డితో కలిసి సోమవారం ఆయన అమీర్‌పేట మెట్రో స్టేషన్లో ప్రారంభించారు. అనంతరం ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ 'మహిళా ప్రయాణికులు, విద్యార్థినులు, సంఘాల అభ్యర్థన మేరకు మెట్రోలో ఒక బోగీలోని కొంత భాగాన్ని మహిళలకు అనుకూలంగా మార్చాం. భవిష్యత్తు అవసరాల మేరకు పూర్తిగా ఒక (మిగతా 2లో)

## వలయంలా మెట్రో

(మొదటి పేజీ తరువాయి)

బోగీని స్త్రీలకే కేటాయిస్తాం. విమానాశ్రయానికి నగరం అన్ని వైపుల నుంచి అనుసంధానం ఉండాలన్న సీఎం సూచన మేరకు వేర్వేరు మార్గాలను పరిశీలిస్తున్నాం. నాగోల్-ఎల్‌బీనగర్ (5 కి.మీ) మార్గాన్ని కలపడం ద్వారా వలయం పూర్తవుతుంది. ఎల్‌బీనగర్- ఫలక్‌నుమా (10 కి.మీ), ఫలక్‌నుమా- శంషాబాద్ విమానాశ్రయం(14 కి.మీ) మార్గంలో మెట్రో విస్తరణ ప్రణాళికలున్నాయి. మెట్రో రెండో దశలో రాయదుర్గం నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు 30.7 కి.మీ మార్గంపై దిల్లీ మెట్రో రైలు సంస్థ(డీఎంఆర్‌సీ) సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపకల్పనపై అధ్యయనం చేస్తోంది. కారిడార్-1లో భాగంగా అమీర్‌పేట-ఎల్‌బీనగర్ మార్గం జులై నాటికి, కారిడార్-3లో అమీర్‌పేట-హైటెక్‌సిటీ మార్గం అక్టోబరు నాటికి సిద్ధమవుతుంది. హైటెక్ సిటీ నుంచి మైండ్‌స్పేస్ వరకు పనులు మొదలయ్యాయి. కారిడార్-2లో భాగంగా జేబీఎస్-ఇమ్లీబన్ మార్గాన్ని ఈఏడాది ఆఖరుకు పూర్తిచేసి వచ్చే ఏడాది ప్రారంభిస్తాం. ఇమ్లీబన్ నుంచి ఫలక్‌నుమా వరకు(5.5 కి.మీ.) పాతబస్తీలో పనులు చేపట్టడంపై సర్వే చేస్తున్నాం' అని వెల్లడించారు.